## విలేఖరులు కావలెను

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO: APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






సంపుటి: 3 సంచిక: 34 శుక్రవారం, ఆగస్టు 30, 2024 ఎడిటర్: పి .వేణుగోపాల్ రెడ్డి పేజీలు: 08 వెల: రూ.2/-


## అభివృద్ధి పథంలో తెలంగాణ



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం..
- ఆలయంలో ప్రత్యేక పూజలు
- గవర్నర్ సమావేశంలో పాల్గొన్న అవార్డు గ్రహీతలు

## వచ్చే నెల 19న 'మిలాద్-ఉన్ నబి' ప్రదర్శన

- మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ ఇదివరకే నిర్ణయించింది.
- 17న గణేష్ నిమజ్జనం ఉన్న విషయంపై కమిటీ ప్రతినిధులతో చర్చించారు.
- వచ్చే ఏడాది 1500వ జన్మదినం కనుక ఏడాది పాటు ఉత్సవాల నిర్వహణకు అనుమతి



హైదరాబాద్, రాష్ట్రంలో వచ్చే నెల 16న జరగాల్సిన మిలాద్-ఉన్-నబి ప్రదర్శనలను 19వ తేదీన నిర్వహించుకునేందుకు గానూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల మిలాద్ కమిటీ ప్రతినిధులు అంగీకరించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ ఇదివరకే నిర్ణయించింది. ఆ మరుసటి రోజు 17 గణేష్ నిమజ్జనోత్సవాలు ఉన్న నేపథ్యంలో మిలాద్ ఉన్ నబి ఏర్పాట్లపై రాష్ట్ర గురువారం రాత్రి సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబరు ఏడు నుంచి గణేష్ నవరాత్రోత్సవాలు, 17న గణేష్ నిమజ్జనం ఉన్న విషయంపై కమిటీ ప్రతినిధులతో చర్చించారు. మతపరమైన విభేదాలు తలెత్తకుండా చూసేందుకు, ఏ వర్గానికి కూడా ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు తేదీలో మార్పు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## రేవంత్ వ్యాఖ్యలు సరి కావు!

- కవిత బెయిల్‌పై ముఖ్యమంత్రి కామెంట్ల మీద సుప్రీంకోర్టు సీరియస్
- సీఎం స్థాయి వ్యక్తి చేయాల్సిన వ్యాఖ్యలా?
- నేతలను సంప్రదించి తీర్పులిస్తున్నామా?
- రాజ్యాంగ పదవిలో ఉన్నారని గుర్తెరగండి
- సంస్థల పట్ల పరస్పర గౌరవం ఉండాలి
- రాజకీయాల్లోకి మమ్మల్నెందుకు లాగుతారు?
- ముఖ్యమంత్రి వైఖరి ఇలానే ఉంటే..
- ఓటుకు నోటు కేసుపై వేరే రాష్ట్రంలో విచారణ
- ప్రభుత్వ న్యాయవాదికి సుప్రీంకోర్టు హెచ్చరిక
- తొలుత కేసు బదిలీకి న్యాయమూర్తులు విముఖం
- సీఎం వ్యాఖ్యలతో నిర్ణయం 2కు వాయిదా

న్యూఢిల్లీ, : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ మద్యం కేసులో కవితకు బెయిల్ ఇవ్వడంపై బుధవారం నాడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది

## మెట్రో ప్రాజెక్టుల్లో కదలిక.. డీపీఆర్‌లు సిద్ధం

- విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులపై సీఎం చర్చించారు.
- ఈ రెండు ప్రాజెక్ట్ ల ఫేజ్ వన్ కు సంబంధించిన అంచనాలను వీలైనంత త్వరగా కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- ట్రాఫిక్ కంట్రోల్ కోసం ప్రపంచం మొత్తం మెట్రో రైలు పై ఆధారపడిందని, పెరిగే జనాభా ప్రకారం విజయవాడకు మెట్రో అవసరం



## భాషా ప్రాచీనతను కాపాడుకోవాలి!

- భాషా ప్రాచీనతను పరిరక్షించుకోవటంతో పాటు భాష మనుగడను కాపాడుకోవటం అత్యంత ఆవశ్యకం
- భారతదేశంలో నాలుగో అతిపెద్ద భాషగా మన్ననలు అందుకుంటున్న తెలుగు
- పాత తెలుగు పదాలను కాపాడుకోవటంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా నూతన తెలుగు పదాల సృష్టి జరగాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.



## పాస్‌పోర్ట్ పోర్టల్ 4 రోజులు బంద్

### సాంకేతిక నిర్వహణే కారణం సోమవారం ఉదయం 6 గంటల తర్వాత అందుబాటులోకి..



హైదరాబాద్, ఆగస్టు 29 : సాంకేతిక నిర్వహణ కారణంగా పాస్‌పోర్ట్ పోర్టల్ నాలుగు రోజులు పని చేయదని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం తెలిపింది. గురువారం (ఆగస్టు 29) రాత్రి 8 గంటల నుంచి సోమవారం (సెప్టెంబరు 2) ఉదయం 6 గంటల వరకు అన్ని రకాల సేవలు నిలిచిపోతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 30న అన్ని రకాల పాస్‌పోర్టు కార్యాలయాల్లోని అపాయింట్‌మెంట్లు రద్దవుతాయని తెలిపింది. అయితే ఈ అపాయింట్‌మెంట్లు రీషెడ్యూల్ అవుతాయని, తదుపరి ఏయే తేదీల్లో రావాలో దరఖాస్తుదారులకు ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం అందుతుందని పేర్కొంది. ఏవైనా సందేహాలుంటే ట.జిడఛ్ఛీట్చఛ్చఛీః్ఝ్ఝ.జౌ౧.జ్నీ? మెయిల్ ద్వారా తమను సంప్రదించవచ్చని గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

## చెక్‌డ్యాంలపై పట్టింపేదీ?

- షెటర్ లేకపోవడంతో వృథాగా పోతున్న నీరు
- కూలుతున్న సైడ్‌వాల్స్, పనిచేయని షెటర్లు
- వృథాగా పోతున్న వరదనీరు
- అధ్వానంగా గోనూరు జుంటివాగు చెక్‌డ్యాం
- కూలిన సైడ్‌వాల్
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న రైతులు




**భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యాంలపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో ఎక్కడికక్కడ శిథిలమైపోతున్నాయి. నీటిని నిలిపే షెటర్లు పనిచేయక పోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షపు నీరు నిలువకుండా వృథాగా వెళ్లిపోతోంది. అలాగే సైడ్‌వాల్స్‌కు మరమ్మతులు చేయకపోవడంతో కూలిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.**

తాండూరు రూరల్, ఆగస్టు 29 : భూగర్భ జలాలు పెంపొందించడంతో పాటు, వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు ప్రభుత్వం చెక్ డ్యాంలు నిర్మిస్తున్నా, వాటిపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. తాండూరు మండల పరిధిలోని గోనూరు శివారులోని జుంటివాగు చెక్ డ్యాం నుంచి సాగునీరు వృథాగా పోతోంది. ఇటీవల కురిసిన వానలకు వర్షపు నీరు చెక్‌డ్యాంలో నిల్వ లేకుండా వృథాగా పోతోంది. చెక్‌డ్యాం తూముకు షెటర్ లేకపోవడంతో నీరంతా కిందికి పోతోంది. మరోపక్క చెక్ డ్యాం గోడ శి?థిలావస్థకు చేరడంతో అది కూడా కూలిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో నీరు నిలిచే అవకాశం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ కింద ఈ చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.40లక్షల మంజూరు చేసింది. అయితే అప్పట్లో ఇరిగేషన్ అధికారులు నామమాత్రంగా పనులు చేసి బిల్లులు తీసుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పనుల్లో నాణ్యత లేకపోవడంతో చెక్‌డ్యాం సైడ్‌వాల్ పూర్తిగా కూలిపోతుంది. ఇప్పటికైనా కలెక్టర్‌తో పాటు జిల్లా నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు స్పందించి చెక్‌డ్యాం మరమ్మతుకు నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుకుంటున్నారు. గోనూరు శివారులోని జుంటివాగు చెక్‌డ్యాం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో కురిసిన వర్షం నీరంతా వృథాగా పోతోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెక్‌డ్యాం సైడ్‌వాల్ మరింత కూలిపోయింది. పూర్తిగా కూలితే వరదనీటితో పంటలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. చెక్‌డ్యాంల మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలి.

# ఇందిర ఫెలోషిప్ తెలంగాణ రాష్ట్ర బూట్ క్యాంప్ లో పాల్గొన్న మంత్రి సీతక్క, ఆత్రం సుగుణక్క






ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 29 ఇందిర ఫెలోషిప్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాల వికాస్ కేంద్రంలో మూడు రోజులపాటుహో తెలంగాణ రాష్ట్ర బూట్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరుకాగా, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలుహో ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదటి మహిళగా ఇందిర ఫెలోషిప్ లో సభ్యత్వం పొందిన సుగుణక్క.. మహిళా సాధికారత, రాజకీయాలను మార్చడం అనే అంశంపై మాట్లాడారు. ఇందిర ఫెలోషిప్ ని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 2009లో ఏర్పాటు చేశారని, భారతదేశంలో మహిళలు చాలా అణిచివేయ బడుతున్నారని సమస్య వస్తే వాళ్లకు వాళ్లే సమస్య పరిష్కారం చేసుకునే విధంగా ఎదగాలనేసి ఇందిర ఫెలోషిప్ సంస్థను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.

# పేద విద్యార్థుల అభివృద్దే, "రజక విద్యా సేవా సంక్షేమ సంగం" లక్ష్యం : దేవలూటి శంకర్...

జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్:(ఆగస్టు 29) తెలంగాణ లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో మెరిట్ సాదిస్తున్న రజక, పేద విద్యార్థులకి, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యా సంక్షేమ సంఘం తరఫున అనేక సేవలు అందిస్తున్నామని ఇక నుండి కూడా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్టాలలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తమ సేవలను రెండు తెలుగు



[ తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ ] రాష్టాలలో విస్తరింప చేస్తామని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రజకులు అనేక ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని, తల్లిదండ్రులు లేని పిల్లలు, పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదువుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి విద్యార్థులకి మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం 80966 46072,6304330 529 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# లిక్కర్ స్కాం కేసు బెయిల్ పై విడుదలైన కవిత చిత్రపటం కు లిక్కర్ పోసి నిరసన....

– స్వతంత్ర సమరయోధురాలు జైలు నుండి వచ్చినట్టు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు...

– తక్షణమే శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి...




జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్(ఆగస్ట్ 29). ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో 150 పై చిలుకు రోజులు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై విడుదల అయిన కవిత చిత్రపటానికి యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ కూడలిలో కవిత చిత్రపటానికి లిక్కర్ పోసి నిరసన తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలు తెలంగాణ పేరు చెప్పుకొని పది సంవత్సరాలు అధికారం అనుభవించి కోట్లు కూడబెట్టిన కేసీఆర్ కుటుంబం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కవితకు తెలంగాణలో నివసించే నైతిక హక్కు లేదని తెలంగాణ బ్రాండ్ దెబ్బతీసిన కవిత వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి రాష్ట్రం విడిచిపెట్టి వెళ్లాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధురాలు జైల్ నుండి వచ్చినట్టు సంబరాలు చేసుకోవడం చూస్తుంటే జనాలు ముక్కున వేలు వేసుకుంటున్నారని కేసు ముగిసినట్టు సంబరాలు చేసుకోవడం చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. నా పోరాటం ఆగదు అని ప్రగల్బాలు పలుకుతున్న కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని ఇన్ని రోజులు జైలు లో ఉన్నప్పటికీ కనీసం ఆమెకు తప్పు చేశాను అన్న పశ్చత్తాపం లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంత పెద్ద కుంభకోణంలో నేర ఆరోపణలు ఎదుర్కొన్న కవితను శాసనమండలి సభ్యత్వం రద్దు చేయాలని బి. ఆర్. ఎస్ పార్టీ నుండి కూడా బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, నాగమణి, బండ నవీన్, జంగ అనిల్, వినోద్ రెడ్డి, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రవితేజ, ప్రసాద్, నాగరాజు, అఖిల్, రాజేష్ లు పాల్గొన్నారు.

# రైల్వే కోడూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఘనంగా జరిపిన తెలుగు భాషా దినోత్సవం...!!

– "గిడుగు వెంకట రామమూర్తి పంతులు"... చిత్రపటానికి పూలమాలవేసి ధన్యవాదాలు తెలపడం జరిగినది...!!

– తెలుగు భాష యొక్క గొప్పతనం..!! ఆ స్వరాలలో ఉన్న తీయదనం...!!

– ప్రపంచంలో ఏ భాషకు ఉండదు, అంటూ చెప్పుకొచ్చిన ఉపాధ్యాయ బృందం..!!



అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఆగస్టు 29 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, తెలుగు శాఖ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన తెలుగు భాషాదినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన మహనీయులను గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్ర పటం నకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పూల మాల వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. తర్వాత జరిగిన కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు భాష కు గిడుగు రామమూర్తి పంతులు ఎంతో సేవ చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలుగు భాష అభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమం నిర్వాహకులు తెలుగు ఉపన్యాసకుడు దాసరి మోషే మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గిడుగు వారు తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను వివరించారు.

ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రమేష్, ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ శ్రీ జి. దయానందం, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె. రమేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు....

# పోయిన మొబైల్ ని వెతికి పెట్టిన పోలీసులు



జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 29:( కోహెడ ప్రసాదరావు) ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొనుక్కొని స్వాధీనం చేసుకున్నామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. అభిలాష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన కట్ట రమేష్ అనే వ్యక్తి ఈనెల 26న తన రెడ్మీ మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు. స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ అభిలాష్ కానిస్టేబుల్ ఏ బాబుతో కలిసి ధనాతన సాంకేతి పరిజ్ఞానంతో ఏ నెట్వర్క్ పరిధిలో చరవాణి ఉన్నదో పతి కట్టి ఈ మేరకు సదరు మొబైల్ ఫోన్ బాధితునికి అందజేసినట్లు ఎస్. హెచ్. ఓ. అభిలాష్ తెలిపారు.

# ప్రమాదవశాత్తు కెనాల్లో పడి వ్యక్తి మృతి



ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) ఆగస్టు 29 ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ కు చెందిన మునుగురి వెంకటేష్ సదర్ మట్ లిఫ్ట్ కెనాల్ లో ప్రమాదవశాత్తుపడి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై లింబాద్రి తెలిపారు వెంకటేష్ బుధవారం రాత్రి శివాజీ నగర్–అంబేద్కర్ నగర్ మధ్య ఉన్న సదర్ మట్ లెఫ్ట్ కెనాల్ బ్రిడ్జిపై కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు అందులో పడి పోయాడు అది గమనించిన అక్కడి స్థానికులు అతడిని బయటకి తీసి స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందాడని వైద్యులు తెలిపారు దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్టు స్థానిక ఎస్సై లింబాద్రి తెలిపారు

# పిల్లింగ్ స్టేషన్ ను ప్రారంబొత్సవం చేసిన.... "డిఐజి"...!!





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 29 క్యాన్సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలంలోని నేడు గురువారం పోలీస్ వెల్ఫేర్ ఐ ఓ సీ పిల్లింగ్ స్టేషన్ ను... కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ ఐపీస్ ప్రారంబొత్సవం చేసారు.... ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు, డి.ఎస్.పి N సుధాకర్, సీఐలు, బీవీ రమణ, SI లు మోహన్ కుమార్ గౌడ్, లక్ష్మీప్రసాద్ రెడ్డి, పుల్లంపేట పోలీసులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, ఆగష్టు 29, పల్నాడు జిల్లా, మాచర్ల . పట్టణంలోని 3వ వార్డ్ లో గల 79వ బూత్ ఇన్చార్జి పిచ్చయ్య మనవరాలు పుష్పాలంకరణ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత కార్యదర్శి కొమెర శివ, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, కంభంపాటి అనిల్ కుమార్, కొమెర శీను, బత్తుల కుమార్, ఉప్పుతోళ్ల దుర్గారావు, కొమెర సాంబ, దేరంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు అందజేత



జన సముద్రం న్యూస్: భీమారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నైతం బాలయ్య అనే ఉపాధి హామీ కూలి పని చేస్తూ చనిపోవడం జరిగింది కాగా అతనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా మంజూరు కావడం జరిగింది. దానిని గురువారం రోజున చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అధికారులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎమ్మార్వో ఉపాధి హామీ అధికారులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలను కూల్చి వేయండి

జనసముద్రం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులను రక్షించి భావితరాలకు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు చెరువు శిఖం భూములలో అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని భీమారం ఎమ్మార్వో గారిని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశించారు.

# వెంకయ్య నాయుడు కు, ఘన స్వాగతం పలికిన..... పోతుగుంట...!!అధ్యక్షులు సాయి లోకేష్....!!



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 29 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రాజంపేట లో నేడు గురువారం మాజీ ఉప రాష్ట్రపతి ముప్పరపు వెంకయ్య నాయుడు కి రాజంపేట రైల్వేస్టేషన్ భారతీయ జనత పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికేరు. మాజీ ఉపరాష్ట్రపతి "ముప్పవరపు వెంకయ్య నాయుడు" ఎర్రగుంట్ల లో జరిగే ఒక ప్రైవేటు కార్యక్రమం తెలుగు భాషా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెళుతూ రాజంపేట రైల్వేస్టేషన్లో కొద్ది నిమిషాలు ఆగడం జరిగింది. ఈ సందర్భంగా వారికి స్థానిక నాయకులు విద్యార్థుల విద్యార్థులతో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ కోతుగుంట రమేష్ నాయుడు పుష్పకవించింది సాల్వతో సత్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రమణ రాజు వారికి ప్రత్యేక పుస్తకాన్ని బహుకరించారు... బిజెపి పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్ వారికి విజ్ఞాపన పత్రం అదించారు.... ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, వివి రమణ, వర్మ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కృష్ణ యాదవ్, ముల్లపూడి సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్ నాయుడు, గొల్ల పోటీ రమణ, వాణి శంకర్, బిజెపి అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భారీ బందోబస్తు

– నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

– వివిధ విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం







మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 29: ప్రతినిధి త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్., భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. హాజరైన వారితో చర్చించి క్షేత్ర స్థాయిలో గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ఏర్పాటు మరియు నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. మండపాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని సూచించారు. ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని, గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, రాత్రి సమయంలో కనీసం ముగ్గురు ఉండేలా చూసుకోవాలని మరియు, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక ప్రాతిపదికన అయినా ఉత్సవాలు ముగిసే వరకు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. సమీపంలో ఉన్న చెరువు లేదా కుంటల లోతును బట్టి విగ్రహాల ఎత్తును నిర్ణయించి ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన మేరకు అన్ని శాఖల అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన బుక్ లెట్లను త్వరలోనే గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు అందిస్తామని పేర్కొన్నారు. వీరందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటికుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లు, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి ఎస్ బి కరుణాకర్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎల్ బి నగర్ మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పలువురు ఏసిపిలు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహేంద్ర హిల్స్ లో ప్రజలకు త్రాగునీరు అందించడానికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడానికి వచ్చిన భూకబ్జాదారులనుతరిమికొట్టిన



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 29: ప్రజలకు నీటిని అందించడానికి కేటాయించిన స్థలాన్ని కొందరు భూకబేదారులు గురువారం సుమారు 3500 గజాల స్థలాల స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించిన భూకబేదాలను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. మహేంద్ర హిల్స్ లో మల్కాజ్గిరి మండలానికి చెందిన సర్వే నంబర్ 844/ 1 గతంలో ప్రభుత్వ స్థలాన్ని మల్కాజ్గిరి ప్రజలకు త్రాగునీరు అందించడానికి 3500 గజాల స్థలాన్ని ట్యాంక్ నిర్మాణం కోసం కేటాయించారు. ఆ స్థలాన్ని స్థలం తమ దాంతో తప్పుడు పత్రాలను సృష్టించి కొంతమంది భూకబ్జాదారులు గురువారం స్థలం దగ్గరికి వచ్చి జెసిబి ల సహాయంతో చదును చేయడానికి వచ్చారు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు లతో కలిసి రాము యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని భూకబ్జాదాలను అడ్డుకున్నారు. గతంలో ఈ స్థలం ప్రభుత్వం మల్కాజ్గిరి ప్రజలకు నీటినందించడానికి ట్యాంక్ నిర్మాణం కోసం జలమండలికి కేటాయించిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో స్థలం మల్కాజిగిరి ప్రజలకు నీటిని అందించడానికి ఉపయోగపడేదేనని తెలిపారు. భూకబ్జాదారులకు ఎవ్వరు వత్తాసు పలికిన సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లి బాబు యాదవ్




కామేపల్లి జనసముద్రం ఆగస్టు 29: కామేపల్లి మండలం లింగాల కోట మైసమ్మ దేవస్థానం ప్రధాన పూజారి పుల్లయ్య శర్మ – పద్మజ్యోతి ల కుమారుడు భాచి మంచి మణి భార్గవ – చంద్రలేఖ ల కూతురు చి. శ్రావణి మొదటి పుట్టినరోజు వేడుక కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ఫతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, రాయల రమణ, వెంకటరెడ్డి, ఇమ్మడి రామనాథం, మేకల అశోక్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి,గ్రామసభల ద్వారా టెక్నికల్ సమస్యలు పరిష్కరించాలి

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని,గ్రామ సభల ద్వారా టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కోసం తక్షణమే 13 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని అన్నారు.సగం మంది రైతులకే మాఫీ కావడం వల్ల మిగతా సగం మంది రైతులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు.బ్యాంకుల చుట్టూ,వ్యవసాయ అధికారుల చుట్టూ అన్ని పనులు మాని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రుణమాఫీ కోసం 45 వేల కోట్ల రూపాయలు అవుతుందని అంచనాకొచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 31 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తామని చెప్పికేవలం 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసిందన్నారు.వారు చెప్పిన ప్రకారమే 13వేల కోట్ల రూపాయలను వెంటనే చేయాలన్నారు.రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను సవరించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.రేషన్ కార్డులు,ఐటీ రిటర్న్స్,రీ షెడ్యూల్ లాంటి వాటిని సవరించాలని డిమాండ్ చేశారు.రైతు వేదికల ద్వారా కాకుండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభలు నిర్వహించి సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 మాసాల అవుతున్న రెండు సీజన్లకు రైతు బరోసా డబ్బులు ఇవ్వకుండా తాత్సార్యం చేస్తుందన్నారు.జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న ఈ తరుణంలో కరెంటు కోతలను నివారించే నాణ్యమైన కరెంటును 24 గంటల పాటు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్,దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు నాయకులు దయ్యాల నర్సింహ,మాయ కృష్ణ,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిపిఎం బొమ్మలరామారం మండల కార్యదర్శి రాకల శ్రీశైలం,నాయకులు ఏదునూరి మల్లేశం,పల్లెర్ల అంజయ్య,కొండమడుగు నాగమణి,అబ్దుల్లాపురం వెంకటేష్,వనం రాజు,సిలివేరు ఎల్లయ్య,కొండా అశోక్,కూకుట్ల కృష్ణ,చింతల శివ,వడ్డబోయిన వెంకటేష్,మచ్చ భాస్కర్,ఐతరాజు కిష్టయ్య,పండాల మైసయ,బోడ ఆంజనేయులు,బందెల ఎల్లయ్య,మోకు దేవేందర్ రెడ్డి,రంగా కొండల్,కడారి కృష్ణ,ముత్యం ప్రకాష్,పాలడుగు రవి,గోరేమియా పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

**– ఆడబిడ్డలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం**
**– కలెక్టర్ తో కలిసి చెక్కులు అందజేత**
**– దళారులను ఆశ్రయించి మోసపోవద్దు**
**– చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి**



జన సముద్రం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు గురువారం రోజున భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నీ ప్రభుత్వం పేదలు బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఎంపీడీవో ఎమ్మార్వో మరియు కాంగ్రెస్ నాయకులు చేకూర్తీ సత్యనారాయణ రెడ్డి పోడేటి రవి దర్శనాల రమేష్ కే నరేష్ కొత్త సత్తిరెడ్డి మోహన్ రెడ్డి అర్కల రమేష్ అజయ్ సుధాకర్ ఫక్రుద్దీన్ రవి పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సదుపాయాలు

**– భీమారం మండల కేంద్రంలో నూతన ఆసుపత్రి భవన శంకుస్థాపన**
**– కోటి నలభై మూడు లక్షలతో నూతన భవన నిర్మాణం**
**– భీమారం మండల ప్రజలకు అందుబాటులోకి రానున్న వైద్య సేవలు**
**– కలెక్టర్ గారితో కలిసి భూమి పూజ**
**– ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**




జన సముద్రం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు గురువారం రోజున భీమారం మండల కేంద్రంలో కోటి నలభై మూడు లక్షలతో నిర్మిస్తున్న నూతన భవన శంకుస్థాపన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు అలాగే నియోజకవర్గంలో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించబోతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా వైద్యశాఖ అధికారులు ఎంపీడీవో ఎమ్మార్వో మరియు కాంగ్రెస్ నాయకులు చేకూర్తీ సత్యనారాయణ రెడ్డి పోడేటి రవి మోహన్ రెడ్డి కొక్కుల నరేష్ దర్శనాల రమేష్ అర్కాల రమేష్ కామెర నరేందర్ బోయిన మహేష్ ఫక్రుద్దీన్ అజయ్ సుధాకర్ తైనేని రవి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సికింద్రాబాద్ నుంచి చందుపట్ల కు బస్సు సర్వీస్..



జన సముద్రం జిల్లా ప్రతినిధి:-భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి ఉప్పల్ డిపో నుంచి సికింద్రాబాద్ టూ చందుపట్ల డిస్టిక్ బస్సు రోజు 3 విడుతాలగా చందుపట్ల టూ సికింద్రాబాద్ కి రాగలదు అందుకు గాను చందుపట్ల గ్రామము నుంచి ఊరిలో ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యాపారులు యువకులు అత్యధికంగా హైదరాబాద్ కి పోతున్నారు కాబట్టి ఈ బస్సు కోసం చందుపట్ల గ్రామ పెద్దలు ఉప్పల్ డిపో మేనేజర్ హరికీర్తి శ్రీనివాస్ శర్మ గారికి గతం లో వినతి పత్రాలు ఈచినదుకు ఈరోజు బస్సు సౌకర్యం కల్పించారు కావున ఊరి గ్రామ ప్రజలు అందరు డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చెర్మాన్ మందడి లక్ష్మీ నరసింహరెడ్డి మాజీ చెర్మాన్ బల్గురి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ చిన్నం పాండు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకల కిష్టయ్య మాజీ ఎంపీటీసీబొక్క కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆదినారాయణ మాయ బాల్నసయ్య పిట్టల వెంకటేష్ చిన్నం వెంకటేష్ నోముల కృష్ణ రెడ్డి సుబ్బురు శ్రీశైలం చీదరకంటి సురేష్ వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ ధ్వజస్తంభ ప్రతిష్ఠ



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలో చెరువు దగ్గర బీబీనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ కేతమ్మ భ్రమరాంబ మల్లికార్జున స్వామి శివలింగం నంది గణపతి ఎల్లమ్మ విగ్రహాల ప్రాణప్రతిష్ఠ,ధ్వజస్తంభ ప్రతిష్ఠ,విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.వేద పండితులతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ యాదవ సంఘం అధ్యక్షులు అచ్చయ్య యాదవ్,తాజా మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, నాచపల్లి సోమయ్య సెట్, దేవేందర్ యాదవ్,కాసుల వెంకటేష్ గౌడ్,నాగరాజు,మనోజ్ యాదవ్, మల్లేష్, పెద్దఅచ్చయ్య యాదవ్, అంజమ్మ, వీరమ్మ, మంగమ్మ, సత్తయ్య పండితులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన ఈరగాని శ్యామ్ గౌడ్ ఇటీవల కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందడం జరిగింది.ఆయన భార్య ఈరగాని మమతకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు గౌడ్ 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి,నూతన బట్టల షాపును ప్రారంభించారు.వారు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**– మర్యాదపూర్వం కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**
**– ఎస్పీ సుధీర్ రామనాథన్ కెకన్,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందచేసి శుభాకంక్షలు తెలిపిన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథన్ కెకన్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, ఈ కార్యక్రమంలో లిసీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పద్మాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.



## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న గవర్నర్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు.గవర్నర్ కు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మానేపల్లి రామారావు,మురళీకృష్ణ,కలెక్టర్ హనుమంతు,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సమావేశమైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి..

**– నియోజకవర్గ పరిధిలోని ఆలేరు, జనగామ మరియు జిల్లా కేంద్రమైనటువంటి భువనగిరి స్టేషన్ లలో అదనపు హాల్టింగులు ఫ్రీక్వెన్సీ ని పెంచాలని అభ్యర్థించిన చామల**




జనసముద్రం జిల్లా ప్రతినిధి:- భువనగిరి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ట్రైన్స్ హల్టింగ్ లు మరియు ఫ్రీక్వెన్సీని పెంచాలని వినతి పత్రం సమర్పించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

1) రైలు నం:12764 పద్మావతి ఎక్స్‌ప్రెస్ జిల్లా కేంద్రమైన భువనగిరిలో ఆగడం లేదు మరియు ఈ రైలును అందుకోవడానికి చాలా మంది ప్రజలు ప్రయాణికులు 70 కి.మీ ప్రయాణించవలసి వస్తుంది.

2) మచిలీపట్నం నుండి బీదర్ రైలు నంబరు 12749 ఆగదు (మచిల్‌పట్నం ఎక్స్‌ప్రెస్) భువనగిరి, ఆలేరు, జనగామ స్టేషన్‌లలో ఆగడం లేదు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

3) కాకతీయ ట్రైన్ భువనగిరి స్టేషన్ ఉదయం 8 గంటలకు చేరుకోవడానికి పాత సమయం కావాలి. ప్రస్తుతం 3 స్టేషన్లకు (జనగామ, ఆలేరు, భువనగిరి) ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య వస్తుంది, ఈ మూడు స్టేషన్లకు ఉదయం 7-8 గంటలకు రావాలి.

4) రైలు నం: 67264 సికింద్రాబాద్ నుండి వరంగల్ వరకు పుష్పుల్ రైలు ప్రయాణీకులకు మాత్రమే ఆధారం, ఇది గతంలో 4 టైమ్డ్ ఫ్రీక్వెన్సీని ఉపయోగించేది మరియు ఇప్పుడు అది ఉదయం పైకి మరియు సాయంత్రం ఒకసారి డౌన్ వార్డులో మాత్రమే ఉంది. మొత్తంమీద ఈ పట్టణాలకు 60 నుండి 100 కి.మీ దూరం మరియు తరచుగా రైళ్లను అందించడం సహాయపడుతుంది. విద్యార్థి/ఉద్యోగులకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం మెట్రో/ఎంఎంటీఎస్ సౌకర్యాలు కూడా లేవు మరియు ఏదైనా జోక్యం చేసుకుంటే హైదరాబాద్ నగరంలో గృహాలు కొనుగోలు చేయలేని దిగువ మధ్యతరగతి కుటుంబాలకు మరింత ఉపాధి అవకాశాలు విద్య లభిస్తుంది. ఈ విషయంలో నేను పైన పేర్కొన్న రైళ్లకు అదనపు హాల్టింగ్ మరియు ఫ్రీక్వెన్సీని పెంచాలని అభ్యర్థిస్తున్నాను మరియు అవసరమైన వాటిని చేయవలసి ఉంది. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి గారు తదితరులు ఉన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రన్నీప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**– వికలాంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య**





నేను సముద్రం జిల్లా ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య పర్యటించారు. మండలంలోని గోవింద్ తండా గ్రామంలో రాజేష్ అనే యువకుడు సొంత నిధులతో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రోజు ప్రారంభించారు. అనంతరం బొమ్మలరామారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వికలాంగులకు ఉచిత బస్ పాస్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## మహిళా సాదికారిత కేంద్రం ఆధ్వర్యంలో వృత్తి శిక్షణా కేంద్రంలో యువతి యువకులకు ఆర్థిక అక్ష రాస్యత పై అవగాహన




జనసముద్రం న్యూస్ : ఆగస్టు 29 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా కేంద్రం శాంతి నగర్ లో ప్రధాన మంత్రి కౌశల కేంద్ర ట్రైనింగ్ సెంటర్లో పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం గురువారం రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్, జె. సుచరిత సి ఎచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ, ఎస్. సంధ్యా రాణి మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకు తగ్గి పోతుందని, కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడావో పథకాన్ని ఏర్పటు చేసారని, ఆడపిల్లల రేటును పెంచడం,శిశు మరణాల రేటును తగ్గించడమే దీనియొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అడపిల్లలు,అన్ని రంగాల్లో ముందుండాలి,అని వారికి చమహిళా చట్టాలు, డి వి సి2005, భాల్యా వివాహ నిషేధ చట్టం 2006,పి సి పి ఎన్ డి టి 1994,పొక్ సో 2013,పోశ్ చట్టం 2013,లాంటి చట్టాలు ఉన్నాయని వివరించారు, హెల్ప్ లైన్ నంబర్స్, శి టీం , సఖి కేంద్రం, సైబర్ క్రైం ,మాదక ద్రవ్యాల ప్రభావాన్ని గురించి వివరించారు మరియు ప్రతి మహిళకి,ఆర్థిక అక్ష రాస్యత అవసరమని, ప్రతి మహిళా,కొంత డబ్బు సేవింగ్ చేసుకోవడం అలవాటు చేసుకోవలని అన్నారు అనంతరం శాంతి నగర్, ప్రథమిక పాఠశాలకు,అంగన్వాడి కేంద్రానికి హాజరైె పిల్లలకు, గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు,వారికి ప్రత్యే కమైన హెల్ప్ లైన్ నంబర్ 1098 ఉందని, హెల్ప్ లైన్ నంబర్ల గురించి ప్రతి ఒక్క విద్యార్థికీ అవగాహన ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి కౌశల కేంద్ర ట్రై నింగ్ సెంటర్ మేనేజర్: నరేశ్, అధ్యాపకులు పి .ఎస్ శాంతి నగర్, హెడ్ మాస్టర్ : సుమిత్ర, ఉపాధ్యయులు, లయన్స్ క్లబ్ మెంబర్స్, అంగన్వాడి టీచర్,హెల్పర్ ,మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

## మినీ ఇండోర్ స్టేడియం నూతన నిర్మాణ పనుల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జారే

**– ముఖ్య అతిథులుగా.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో జంగారెడ్డిగూడెం రోడ్డులో గల సాయిబాబా ఆలయం పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన. ఇండోర్ మినీ స్టేడియం నూతన నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని. ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ. పూజా కార్యక్రమం చేసి శంకుస్థాపన చేశారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలసి తెలుగు భాషా దినోత్సవం మరియు హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్. జయంతిని. పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగ వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి. ఘన నివాళి అర్పించి విద్యార్థులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. సుంకవల్లి వీరభద్రరావు. చిన్నంశెట్టి సత్యనారాయణ. నంద్రు రమేష్. పణి. నవీన్. క్రీడాకారులు, పలు పాఠశాలలకు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ఋణ మాఫీ కాక లబోదిబోమంటున్నా రైతులు

– మహబూబాబాద్ జిల్లా



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఆగస్టు 29 గంగారం మండలం పుట్టలభుపతి గ్రామానీ కి చెందిన రైతులు దాదాపు 40 మంది రైతులకు ఏ ఒక్క రైతుకు ప్రభుత్యం ప్రకటించిన పంట రుణాలు మాఫీ కాక లబోదిబోమంటున్నారు. ఈ రైతులు 10 మంది 1 లక్ష పైన 30 మంది రైతులు లక్ష లోపు బ్యాంక్ లో పంట రుణ్ణాలు తీసుకున్నారు. వీరు కొందరు 2017 లో అకౌంట్ ఓపెన్ చేశారు. మరికొందరు 2018 లో ఓపెన్ చేశారు. ప్రభుత్యం ప్రకటించిన గడువు 12డిసెంబర్ 2018 నుండి 2023 వరకు టైం లో రుణాలు తీసుకున్నప్పటికీ. బ్యాంక్ అధికారులు ఈ రైతుల ఖాతాలు రెన్యువల్ చేయలేదు దీంతో రుణ మాఫీ పోర్టల్ లో ఈ రైతుల ఆధార్ కార్డు నంబర్స్ ఎంటర్ చేస్తే. డీటైల్స్ నాట్ ఫౌండ్ అని వస్తుందనీ గంగారం వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు వ్యవసాయ అధికారీ బ్యాంక్ స్టేట్మెంట్ డీటైల్స్ తీస్కొని ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు వివరణ ఇచ్చారు. కాగా పేద రైతుల మయిన తమకు రుణ మాఫీ వర్తింప చేయాలని బ్యాంక్ వ్యవసాయ అధికారులను పుట్టలభూపాతి గ్రామ రైతులు సోలం మల్లయ్య రమేష్ సమ్మక్క భుజెందర్రావు నర్సయ్య కల్తీ చండర్రావు గాద య్య కన్నయ్య పాపయ్య ఈశాం సురేందర్ సారయ్య దూలయ్య రంగయ్య ఇంక తదితర రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

## ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా చందేపల్లి ముద్దుబిడ్డ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు. 29) జనసముద్రం న్యూస్ మోటకొండూర్ మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర జహంగీర్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ( అధిపతి ) గా నేడు ప్రొఫెసర్ వై జహంగీర్ ( మాదిగ ) పదవి బాధ్యతలు స్వీకరించారు. 50 ఏళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో దళిత ముద్దుబిడ్డ దళిత వర్గాల మార్గదర్శకులు ఎర్ర జహంగీర్ మాదిగ మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సీనియర్ ప్రొఫెసర్లు మరియు ప్రొఫెసర్లు మరియు నా సహోద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులవడం నాకు ఒక గొప్ప అవకాశం భావిస్తునని అని, నా విభాగానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనుబంధ కళాశాలలు మరియు రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా ప్రొఫెసర్ వై జహంగీర్ మాదిగ నియామకం కావడంతో చందేపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు, గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## తల్లిదండ్రుల పోషణ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : ఆగస్టు 29 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) వృద్ధాప్యంలోని తల్లిదండ్రుల పోషణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మారం మండలం పైడి చింతపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపు రెడ్డి తన కుమారుడైన శ్రీ గడ్డం స్వామి రెడ్డి తన బాగోగులు చూసుకోవడం లేదని , శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి గతంలో జారీ చేసిన ఉత్తర్వులను పాటించడం లేదని, కావున గడ్డం స్వామి రెడ్డికి గతంలో బదిలీ చేసినటువంటి దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) ను రద్దు చేయుటకు దరఖాస్తును సమర్పించారు. అట్టి దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి కలెక్టర్ కార్యాలయములో విచారణ జరుపగా, శ్రీ గడ్డం స్వామి రెడ్డి పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించారని ధ్రువీకరించి , తన తండ్రి గడ్డం బాపు రెడ్డి కోరిక మేరకు, తల్లితండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 క్రమము గడ్డం బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి గతంలో చేసిన దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) లోని స.నెం. 139, 164/ఎ, 165ఎ/2, 165బి విస్తీర్ణం (0.2050), (0.13), (4.12), (1.00) మొత్తం ఎ. (6.0550) గుంటల భూమిని గడ్డం స్వామి రెడ్డి పేరిట నుండి రద్దు చేసి తిరిగి గడ్డం బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి పేరిట బదిలీ చేయుటకు నిర్ణయించామని అన్నారు. అదే విధంగా గడ్డం బాపు రెడ్డి పోషణకు ప్రతి నెలా వారి పిల్లలు స్వామి రెడ్డి సింగిరెడ్డి లత పది వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాధ్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న నేషనల్ హ్యూమన్ రైట్స్.

– మంగళపల్లి హుస్సేన్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 మహబూబాబాద్ జిల్లా టౌన్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ నాలుగు వసంతాలు పూర్తిచేసుకొని ఐదవ సంవత్సరం లోకి అడుగిడుతున్న సందర్భంగా ఫౌండర్ & ట్రెజరర్ మంగళంపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన లీగల్ అడ్వైజర్, ఆల్ ఇండియా లేబర్ పార్టీ అధ్యక్షులు బట్టు శ్రీను మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ సాధారణ పౌరునికి హ్యూమన్ రైట్స్ గురించి తెలుసుకోవడం చాలా అవసరం అని, ఇలాంటి గొప్ప భాధ్యతలను స్వీకరించి మంగళంపల్లి హుస్సేన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్థాపించి గత నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా తమ సర్వీస్ మెంబర్స్ తో విశేష సేవలందించడం అభినందనీయమ్ అని ఈ సంస్థ చేస్తున్న నిస్వార్ధ సేవలకు ఇండియా స్థాయిలో తగిన గుర్తింపు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫర్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ తమ సేవలను గుర్తిస్తున్న ప్రతీ ఒక్కరికీ, తమకు దేశవ్యాప్తంగా, రాష్ట్రాల నుండీ సహకరిస్తున్న ప్రతీ ఒకరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఏరియా అస్పత్రిలో రోగుల పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్టేట్ అడ్వయిసర్ వీరయ్య, రామ్మూర్తి, తాళ్ళ ఉపేందర్, మాచర్ల శ్రీనివాస్, విష్ణు, దేశగాని అశోక్, విక్రమ్, సంధ్య, షహనా ఖాన్, వాణి, నాగరాజు, రాజేష్, శ్రీరామ్ ప్రసాద్, దిలీప్, పానుగంటి విష్ణువర్ధన్, బండమీది సంపత్ తదితరులు పాల్గొన్నారు

## గాదెరుక్మరెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం..




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 మహబూబబాద్ జిల్లా టౌన్ పరిధిలో స్థానిక గాదె రుక్మ రెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం జరిపారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనాగోపీకృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవన్ని జరుపుకుంటామని ధ్యాన్ చంద్ హాకీ క్రీడలోవరసగా ఎనిమిది పతాకాలు అందులో మూడు స్వర్ణలు సాధించి దేశం యొక్క ఘనత నలుమూలల చాటిచెప్పిన క్రీడ యోధుడు అని ద్యాన్ చంద్ స్ఫూర్తి దేశానికి ఆదర్శమని నేటి యువత మరియు విద్యార్థులు ధ్యాన్ చంద్ జీవిత చరిత్రను తెలుసుకోవలసిన అవసరం ఉంది అని అన్నారు ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు రఘు హరి ప్రసాద్ వీరన్న ఉపేందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## పత్రికల వారికి, సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:29) నాయకత్వాన మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శి కే ఏసురత్నం ఏఐటియుసి అధ్యక్షులు ఎం డి యూసుఫ్ కార్యదర్శి, స్, బాలరాజు కే స్వామి , సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి మున్సిపల్ అన్ని రంగాల్లో పనిచేస్తున్నటువంటి అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ చేసేదాకా కనీస వేతనం 26 వేల వేతనలు ఇవ్వాలని, రిటైర్మెంట్ మరియు మరణించిన వారి స్థానంలో వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలని కోరినారు, అదేవిధంగా జనాభాకు అనుగుణంగా జిహెచ్ఎంసిలో మరియూ , రాష్ట్రములోని అన్ని మున్సిపాల్టీ లలో కార్మికులను ఖాళీలను భర్తీ చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది పై విషయంపై సీఎం స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఈ మెసేజ్ పంపుతామని అన్నారు మీరు కూడా సంబంధిత అధికారులతో చర్చించాలని నాయకత్వానికి సూచించడం జరిగింది

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:29) 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో ఇరవై ఏడు లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, పోశెట్టిగౌడ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ లో రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే..



ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) ఆగస్టు 29 జన్నారం మండలం కవ్వాల గ్రామములో నేడు రుణమాఫీ పథకంలో రేషన్ కార్డు లేని రైతులకు కుటుంబ సభ్యుల ధృవీకరణ మండల వ్యవసాయ అధికారి గారు సర్వే నిర్వహించటం జరిగింది రేషన్ కార్డు లేని వారికి మాత్రమే ప్రస్తుతం సర్వే నిర్వహించి ఆప్ లో లైవ్ ఫోటో తీసుకోవటం జరుగుతున్నది అని వివరించటం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి ఆక్రముల్ల, కవ్వాల రైతులు సక్రు నాయక్, కలిరాం, బానావత్ రమేష్, మహేముద్, సతన్న తదితరులు పాల్గొన్నారు

## నూతన స్వీట్ షాప్ ప్రారంభించిన శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.





కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:29) మల్లారెడ్డి నగర్ గాజులరామారంలో శ్రీ వినాయక స్వగృహ స్వీట్స్ రెండవ శాఖను కమతం గోపి కుటుంబరావు దంపతుల ఆహ్వాన మేరకు కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు దంపతులు ఇరువురు రెండవ శాఖను ప్రారంభించడం మరియు వారితోపాటు మరి కొంతమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమని , ప్రభుత్వ ఉద్యోగాలు పై ఆధారపడకుండా యువత తమతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పిస్తున్న వారికి ప్రభుత్వాలు తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినీడి ప్రసాద్ ,అడబాల షణ్ముఖ , శ్రీనివాస్ గోవింద, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు

## ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 ఆగష్టు 31, ఇంద్ర పార్క్ వద్ద జరుగు బహిరంగ సభ ను సెప్టెంబర్ 1,2-2024 తేదీలలో హైదరబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఈనెల 31న హైదరాబాద్ సెంటర్లోని విందిరాపార్కు వద్ద జరుగు బహిరంగ సభను సెప్టెంబర్ 1 2 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని విక్రమ్ నగర్ కాలనీలో గోడ పత్రికలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు నాయకురాలు సామ రజిత మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి పితృస్వామ్య ఆధిపత్యానికి, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడదామని పిలుపునిచ్చారు. అర్ధ శతాబ్ద కాలంగా మహిళల అభ్యున్నతికోసం నిరంతరం పోరాడుతూ, స్త్రీలకు విద్యా, వైద్యం, ఉపాధి తో పాటు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించబడాలనే లక్ష్యంతో ప్రగతిశీల మహిళా సంఘం ఉద్యమిస్తోంది అన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు నేటి ప్రభుత్వాల వైఫల్యమే అని, దేశంలో డ్రగ్స్, మత్తు పదార్థాలను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, వీటి కారణంగానే మత్తులో కొన్ని మానవ మృగాలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నాయని. ఇటువంటి వాళ్ళను ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలన్నారు, స్త్రీ, పురుష అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం పిఓడబ్ల్యూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగశీల మహిళా సంఘం మండల సహాయ కార్యదర్శి మునిత పట్టణ ఉపాధ్యక్షురాలు కల్పన పట్టణ కార్యదర్శి కూరపాటి కళ్యాణి నాయకురాలు విజయ సంధ్య కవిత ఉపేంద్ర ఉమా శోభ శ్రీలత దుద్దేల సుజాత తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఎస్పీ

- ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
- ఎఫ్ ఐ ఆర్ లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలి
- డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ.పి.ఎస్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ.పి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆహ్లోద్దకరంగా ఉంచుకోవాలని అన్నారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పోలీస్ సబ్సిడరీ కాంటీన్ ను సందర్శించారు. పోలీస్ సబ్సిడరీ కాంటీన్ లొ తక్కువ ధరకు లభించే నిత్యావసరాల వస్తువులు పోలీస్ సిబ్బంది ఉపయోగించుకోవాలి అన్నారు. పక్కనే ఉన్న పోలీస్ మినరల్ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ స్టేషన్ వస్తే న్యాయం చేకూరుతుంది అనే విధంగా పని చేయాలనీ తెలియచేసారు. నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియ చేయాలనీ భాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ వస్తే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తాం అనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని మరియు వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉద్యోగం అనేది భాధ్యతతో కూడుకున్నదని క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రూరల్ ఎస్.ఐ దీపిక, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (ఆగస్ట్:29) కూకట్ పల్లి: వచ్చేనెల ఏడవ తారీఖున జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ రానున్న వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలకు భక్తులకు కావాల్సిన మౌలిక వసతుల గురించి జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ అధికారులతో, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో, ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో రంగధాముని చెరువు వద్ద 7 క్రేనులను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా జిహెచ్ఎంసి అధికారులు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ అధికారులు పోలీసు అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరం ఉత్సవాలలో అన్ని విభాగాల వారు పనిచేయడం వల్ల ఎలాంటి ఆటంకాలు జరగలేదని రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో ఎలక్ట్రిసిటీ అధికారులు రంగదాముని చెరువు వద్ద ఎలాంటి ఆటంకాలు కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులకు భక్తులు విగ్రహాలు నిమర్జనానికి వచ్చే సమయంలో భక్తులకు వాహనాలను పార్కింగ్ చేయడం కొరకు ప్రైవేటు స్థల యజమానులతో మాట్లాడి పార్కింగ్ కావాల్సిన స్థలాన్ని ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. శానిటేషన్ అధికారులు ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రోజు శానిటేషన్ పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా మొదటి రోజునుండే ఆరోగ్య శాఖ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు, ఆర్టీసీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది.

## హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేష్ ఉత్సవాలు

హైదరాబాద్: హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేష్ ఉత్సవాల నిర్వహణ ఉండాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ప్రధాన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మండపాల ఏర్పాటు, తొమ్మిది రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం





ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 29 క్రీడలు మన ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమైనవి. భారతదేశంలో ప్రతి ఏడాది ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2012 నుంచి భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. జాతీయ ఐక్యతను, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి, యువ తరాన్ని క్రీడలలో నిమగ్నమయ్యేలా ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది. అయితే జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29నే ఎందుకు జరుపుకోవాలని నిర్ణయించారు? ఇందుకుగల ప్రాముఖ్యత భారత హాకీ మాంత్రికుడు దివంగత మేజర్ ధ్యానంద్ గౌరవార్థం.. ఆయన జన్మదినమైన ఆగస్టు 29 భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని జన్నారం శ్రీకృష్ణవేణి పాఠశాలలో కిష్టాపూర్ టీ జి బి పాఠశాల పి డి పనిచేస్తున్న సునీత ను గౌరవంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపొనకల్ తాజా మాజీ సర్పంచ్,లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ లయన్ జక్కు భూమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కస్తూరి సతీష్ కుమార్ ట్రెజరర్ సందీప్ కుమార్. దోమల కృష్ణవేణి ,సంగీత విద్యార్థులను పాల్గొన్నారు.

## ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్ కు ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి ఎంపీ చామల

- భవిష్యత్ తరాల అభివృద్ధి మహిళలపైనే ఆధారపడి ఉంది
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి






యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కీసర మండలం రాంపల్లి దాయార గ్రామంలోని బాలవికాస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ బూట్ క్యాంప్ ను ఉద్దేశించి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల అభివృద్ధి మహిళల పైనే ఆధారపడి ఉందని అన్నారు.మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళినప్పుడే సాధికారిక సాధ్యమవుతుందని చెప్పారు.కుటుంబం అభివృద్ధి చెందాలన్నా, కుటుంబ సభ్యుల జీవన విధానం ఒక నాణ్యమైనదిగా కొనసాగాలన్న మహిళలే కీలకమని గుర్తు చేశారు.మహిళలలోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయి కాబట్టి నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు డాక్టర్ సల్ల సౌజన్య,పీసీసీ ప్రధాన కార్యదర్శి గోదాసు పృధ్వి,యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ ఒంగోలు వెంకన్న, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిడుగు రామ్మూర్తి పంతులు గారి జన్మదినం సందర్భంగా భద్రాచలం కళాశాలలోవ్యవహారిక భాషా దినోత్సవం.



జన సముద్రం ఆగస్టు 29 బ్యూరో చీఫ్ టి జి & ఎ పి స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి స్వయం ప్రతిపత్తి కళాశాల భద్రాచలం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకొని వ్యవహారిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు డా. జాని మిల్టన్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి, వ్యవహారిక భాష గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తెలుగు విభాగాధిపతి డా. కపిల భారతి, తెలుగు అధ్యాపకులు డా. నందూరి రాంబాబు, జాయ్కిరణ్, వీరన్న, చరిత్ర అధ్యాపకులు డా. కిరణ్కుమార్, రసాయనశాస్త్ర అధ్యాపకులు శ్రీ.సుధాకర్, మరియు అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డు మార్గంలో ఇరువైపులా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు



జనసముద్రం న్యూస్ : ఆగస్టు 29 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్ స్టేషన్ దగ్గర నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు పక్కన ఉన్న పబ్లిక్ టాయిలెట్ ప్రక్కన నుండి రైల్వే స్టేషన్ వరకు మధ్య మధ్యలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. రైల్వే స్టేషన్ కు వెళ్ళే రోడ్డు మార్గంలో ఎడమ వైపు కుడి వైపు పెరుగుతున్న అట్టి అక్రమ నిర్మాణాల సామాన్లు , పందిరీలు , పరికరాలు కారణంగా రోజు రోజు కు రోడ్డు మీదకు వచ్చేలాగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. రోడ్లపై విపరీతంగా పెరుగుతున్న ఇట్టి అక్రమ నిర్మాణాలపై పెద్దపల్లి పట్టణ మున్సిపల్ అధికారులు , ట్రాఫిక్ పోలీస్ శాఖ వారు చొరవ తీసుకొని అక్రమ నిర్మాణాలు తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం పురస్కారంచుకోని గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులకు జిల్లా క్రీడా, యువజన శాఖ ఆధ్వర్యంలో టగ్గా ఫర్, చదరంగం, మ్యూజికల్ చెర్, తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో టగ్గా ఫర్, పురుషుల విభాగంలో జిల్లా మాత్య శాఖ, మహిళా విభాగంలో మొదటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, రెండవ స్థానంలో రెవెన్యూ శాఖ, మ్యూజికల్ చెర్ లో మొదటి బహుమతి డి. శిరీష, రెండవ బహుమతి ఎండి.హాసిన, విద్యా శాఖ, లకు లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా అధికారి బి. అనిల్ కుమార్, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి నరసింహస్వామి, ఏడి సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, జిల్లా మాత్య శాఖ అధికారి వీరన్న, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు లేని కుటుంబాల సర్వే:- కవ్వాల్



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని కవ్వాల గ్రామములో గురువారం నాడు రుణమాఫీ పథకంలో రేషన్ కార్డు లేని రైతులకు కుటుంబ సభ్యుల ధృవీకరణ మండల వ్యవసాయ అధికారి సర్వే నిర్వహించటం జరిగింది. రేషన్ కార్డు లేని వారికి మాత్రమే ప్రస్తుతం సర్వే నిర్వహించి ఆప్ లో లైవ్ ఫోటో తీసుకోవటం జరుగుతున్నది అని వివరించటం జరిగింది. అని వ్యవసాయ విస్తరణ అధికారి ఆక్రముల్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో కవ్వాల రైతులు సక్రు నాయక్, కలిరాం, బానావత్ రమేష్, మహేముద్,సతన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను బ్రతికించండి

- తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా డా.కమలహాసన్ రావు ఆందోళన




జనసముద్రంన్యూస్, ఆగష్టు 29, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణవేణీ జూనియర్ కళాశాల లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు కేలం ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల పట్టణంలోని ప్రముఖ డాక్టర్ కమలహాసన్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాంథిక భాష మరియు వ్యావహారిక భాష మధ్య తేడాలను ఉదాహరణ లతో వివరిస్తూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. రానురాను తెలుగు భాష విశిష్టతను పాలకులు తగ్గిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు తిరుమలేష్ , సంస్కృత అధ్యాపకులు కోడెల పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు

## గుడ్లవల్లేరు నూతన ఎస్ఐ బాధ్యతలు చేపట్టారు..




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.29. గుడ్లవల్లేరు నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వి వి సత్యనారాయణ.గత సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా కాకినాడ నుండి కృష్ణాజిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరో కు బదిలీ పై రాగ ఇప్పుడు గుడ్లవల్లేరు ఎస్ఐ గా బదిలీ పై వచ్చి భాద్యతలు స్వీకరించారు.

## నేడే మర్రివేముల లో వనం..మనం కార్యక్రమం: ఎంపిడిఓ నాగేంద్ర ప్రసాద్.

జన సముద్రం న్యూస్,ఆగస్టు 29 పుల్లల చెరువు. ఈ నెల 30 వతేదీన మండలం లోని మర్రివేముల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వనం..మనం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడివో వై.వి.నాగేశ్వరప్రసాద్ తెలిపారు.వనం..మనం కార్యక్రమం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో జరుగుతుందని,ఈ కార్యక్రమంలో 400 మొక్కలను నాటడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా,మండల ప్రాదేశిక సభ్యులు,సర్పంచులు,మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామీ,వెలుగు సిబ్బంది,గ్రామ స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.వనం..మనం కార్యక్రమం గురించి గ్రామంలో ముందుగా టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు

## మాచర్ల కు వచ్చి వెళ్లిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 29. కండీషన్ బెయిల్పై ఉన్న మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురువారం సంతకాలు నిమిత్తం హైదరాబాద్ నుంచి నర్సరావుపేట వచ్చి తిరుగు ప్రయాణంలో మాచర్లకు వచ్చారు. పిన్నెల్లి అరెస్టు తరువాత ఇదే మాచర్లకు రావటం ఇదే మొదటిసారి. మాచర్లలోని తన స్వగృహం లోని తల్లిదండ్రులను పలకరించి హైదరాబాద్కు వెళ్ళారు. మార్గమధ్యలో మాచర్ల మండలం కొత్తపల్లి జంక్షన్ వద్ద కొంత మంది వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వెళుతున్న కారును ఆపటంతో వారితో కొంత సేపు మాట్లాడి వెంటనే హైదరాబాద్ వెళ్ళిపోయారు.

## జోరు వానలో కూడా కొనసాగిన "మీ ఎమ్మెల్యే మీ ఇంటికి" కార్యక్రమం



ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ రఘురాం రెడ్డి

అశ్వారావుపేట జనసముద్రం న్యూస్ : అశ్వారావుపేట నియోజవర్గంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తలపెట్టిన మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమం జోరువానలో కూడా విజయవంతంగా కొనసాగింది. మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండవ విడత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం అశ్వారావుపేట మండలంలో ఆసుపాక, అనంతారం, గాండ్ల గూడెం, మల్లాయి గూడెం, పంచాయతీలలోని పలు గ్రామాలలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ రెవెన్యూ అధికారులతో కలసి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. వర్షంలో కూడా ప్రతి గ్రామంలో ఘన స్వాగతం పలికిన ఆడపడుచులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పలు గ్రామాలలో జటిలంగా ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనికీ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను స్వయంగా పరిశీలించినందువలన తప్పకుండా గిరిజన ప్రాంత నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు

- జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్



జనసముద్రం న్యూస్// మునగాల ప్రతినిధి //ఆగస్టు 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని తాడువాయి గ్రామాన్ని జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్ గారు సందర్శించారు ..వర్షాలు కురుస్తున్నందు వల్ల సీజనల్ వ్యాధుల ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు దోమలు పుట్టకుండా కుట్టకుండా నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలి దోమల వ్యాప్తిని అరికట్టి జ్వరాల బారిన వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేస్తున్నట్లు ప్రజలలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల చైతన్యం చేస్తున్నట్లు తెలియజేశారు. కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల అన్ని శాఖల సమన్వయంతో పారిశుధ్యం మెరుగు కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో , మండల స్థాయిలో , గ్రామస్థాయిలో ఉన్న అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలియజేశారు. మునగాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని తాడువాయి గ్రామంలో డెంగ్యూ వ్యాధిగ్రస్తులను,జ్వర పీడితుల ను ,వీధుల్లోని పారిశుద్ధాన్ని పరిశీలించారు.వీరి వెంట జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతిలాల్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ సముద్రాల సురేందర్ ,రాజు,అనంతరం జ్వరపీడుతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం గ్రామంలో పారిశుద్యాన్ని పరిశీలించారు. వారుసి మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం మెరుగు కొరకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని , ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని దీనివల్ల దోమల నివారణ చర్యలు తీసుకోవచ్చని తెలియజేశారు. వైద్య సిబ్బంది ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్ యాక్టివిటీ నిరంతరం కొనసాగుతుందని గ్రామపంచాయతీ అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహించాలని వారికి తెలిపారు. డెంగ్యూ వ్యాధిగ్రస్తుల చుట్టు ప్రక్కల 50 గృహాల్లో పైరేత్రం మందును పిచికారి చేశారు,..ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని తెలిపారు,మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ తయారుచేసి వాటిలో వేసే విధంగా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వర పీడితులకు మెరుగైన చికిత్స అవసరమైతే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ జ్వరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎవరికైనా జ్వరానికి సంబంధించిన వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ప్రజలు తప్పనిసరిగా దోమతెరలు వాడాలి. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నివారణ డివిజన్ అధికారి సముద్రాల సురేందర్, పల్లె దవఖాన వైద్యాధికారి వైష్ణవి,ఎంపీ ఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి కీటక జనిత నివారణ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ ఏఎన్ఎం లు సుచరిత మమత ,ఆశా కార్యకర్తలు కలమ్మ, మయూరి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం



జనసముద్రం న్యూస్, ఆగస్టు 29, ఏలూరు జిల్లా, పోలవరం నియోజవర్గం, వచ్చే నవంబర్ నుండి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించి మెదటి దశ నిర్మాణం పూర్తి చేస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. 12,000 కోట్లు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరు చేస్తూ కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపటం పట్ల ఎంపీ హర్షం తెలిపారు. కాపర్ డామ్, దయాఫ్రమ్ వాల్ తో సహా పూర్తిస్థాయిలో గేట్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. పోలవరం నిధులు మంజూరు కావటంలో చంద్రబాబు నాయుడు కృషి చాలా ఉందన్నారు. ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, జలశక్తి మంత్రులను పలుమార్లు కలిశారన్నారు. రాష్ట్రం బాగుపడాలన్నా, పోలవరం పూర్తికావాలన్నా, తెలుగు వారు తల ఎత్తుకు తిరగాలన్నా ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసారు. గత ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రం 25 సంవత్సరాలు వెనుకబడిందన్నారు.12,127 వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయటానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి 15,000 కోట్లు కేటాయింపు, పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడటానికి దిగుమతి సుంకం వేయబోతున్నారని, ఎన్నికల్లో చెప్పిన ప్రతి పనీ చేస్తామన్నారు. స్వర్ణాంధ్ర రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్



రాయచోటి ,జనసముద్రం న్యూస్, ఆగస్టు 29: అన్నమయ్య జిల్లాలో వారానికి ఏ మండటానికి సందర్శింన చేస్తారో తెలియదు పేదవాడి ఆశాయానని ఇల్లును మళ్ళీ వెలుగులోకి తీసుకొ తీసుకొస్తున్న గృహ నిర్మాణ శాఖ సంచాలకులు సాంబశివయ్య. అన్నమయ్య జిల్లాలో అందరూ గృహ నిర్మాణ శాఖ లబ్ధిదారులుకు మనవి తెలియజేయడం ఏమనగా మార్చి 2025 నాటికల్లా పూర్తి చేయని ఇండ్లకు గవర్నమెంట్ ఇచ్చే సబ్సిడీ నిలిపివేయడం జరుగుతుంది. ప్రతి మండల అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇంజనీర్ అసిస్టెంట్లు, పూర్తిగా గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయాలి అలాగే గుర్రంకొండ మండల లేఔట్ లో సందర్శింన చేసి అక్కడ ఉన్న మండల టీంతో లేఔట్ లో వెళ్లి లబ్ధిదారులతో సమావేశం చేసి వాళ్ళకి కావలసిన బిల్లులు ఎందుకు ఇల్లులు, చేయలేకపోతున్నారు సమస్యలు ఏమైనా ఉన్నాయా, ఎందుకు మధ్యలో ఆగిపోతున్నారు వాళ్లకు చక్కగా వివరించి మీకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా నన్ను కలవచ్చు అవసరమైతే నా ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయండిబీ 7093931084 అలాగే ప్రభుత్వం వారు కాల్ సెంటర్ పెట్టారు ఏమైనా హౌసింగ్ సంబంధించిన లబ్ధిదారులకు ఏ ఏ సమస్యలున్నా బిల్లు కావచ్చు ఇసుక, కడ్డీలు, సిమెంటు, అధర్ మెటీరియల్, ఇలాగా ఏమైనా సమస్యలు ఉంటే ఉదయం 9:30 నుండి సాయంకాలం 5:30 వరకు చేయొచ్చు టోల్ ఫ్రీ నెంబర్: 08561293086 ఒకవేళ నా నెంబర్ పనిచేయకుంటే నేరుగా నన్ను ఆఫీసులో కలవచ్చు మండలంలో ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగినా ఇబ్బంది పెట్టిన ఏసీబీ వాళ్లను సంప్రదించండి . అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని నేను వారానికి ఏదో ఒక మండలం వస్తూ ఉంటాను లబ్ధిదారులనే అడిగి తెలుసుకుంటా గ్రామాల్లో అవేర్నర్స్ తీసుకురావాలి లబ్ధిదారులకు అన్నమయ్య జిల్లా గృహ నిర్మాణ శాఖ వారు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మండలం ఎంపీడీవో, ఏఈలు, పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీర్ అసిస్టెంట్లు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దొనకొండ వ్యాయామ ఉపాధ్యాయులు కాలే నరసింహారావు కి అవార్డు మరియు ఘన సత్కారం



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు 2023 24 విద్యా సంవత్సరంనకు స్కూల్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డులో భాగంగా ప్రకాశం జిల్లా నుంచి 5 పాఠశాలలు ఎంపిక చేయగా దొనకొండ పాఠశాల రెండవ స్థానంలో ఎంపికగా ఈ కార్యక్రమాన్ని జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29వ తేదీన ప్రభుత్వ డైట్ కళాశాల మైనంపాడు లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కే వనిజ ఆధ్వర్యంలో భాగంగా సంతనూతలపాడు ఎంఈఓ డి వెంకట్ రెడ్డి డీసీవి సెక్రెటరీ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మరియు ఎస్ఎంసి చైర్మన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అవార్డులను పొందిన పాఠశాలలకు ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను మేము ఉంటుందని సర్టిఫికెట్ ప్రధానం చేసి సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా దొనకొండ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు కాలే నరసింహారావును సర్టిఫికెట్ తో పాటు శాలువతో సత్కరించడం జరిగినది. దొనకొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి రామాంజనేయులు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు మా పాఠశాల రెండవ స్థానంలో అవార్డు రావడానికి వ్యాయామ ఉపాధ్యాయుడు కాలే నరసింహారావు సహకారం ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేల్ ఎన్సిసి విద్యార్థులచే ఘనంగా 2కే రన్...



అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఆగస్టు 29 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేల్ మండలంలో... 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ మూర్తి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా ఎన్సిసి విద్యార్థులచే ఘనంగా 2కే రన్ ను నిర్వహించారు. ఈ 2కే రన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. పురుషోత్తం రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ పుట్టినరోజున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఒలంపిక్స్ హాకీలో మూడు గోల్డ్ మెడల్స్ అందించిన ఘనత ఆయనకు చెందుతాదని తెలిపారు. అనంతరం ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ నేటి యువత శారీరికంగా మంచి ఫిట్నెస్ సాధించి , చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని తెలిపారు. ఈ 2కే రన్ ను చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కేకే వడ్డేపల్లి మూల రోడ్డు వరకు వెళ్లి, తిరిగి పాఠశాల వరకు కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, దుర్గరాజు, పిఇటి షబ్బీర్, చిన్నబాబు, బాలాజీ నాయక్, ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడివాడ రూరల్ మండలం కాశిపూడిలో... మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల పునర్ ప్రారంభంలి

**- గ్రామ పెద్దలతో కలిసి పాఠశాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు....**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.29. గుడివాడ రూరల్ మండలం కాశిపూడి గ్రామంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నారన్న కారణంతో మూడేళ్ల క్రితం మూసివేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గురువారం తిరిగి పునర్ ప్రారంభం అయింది. విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కళతోటి థామస్ పాఠశాలలో విద్యా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ కుంటి సాకులతో గత ప్రభుత్వం అనేక గ్రామాల్లో విద్యావ్యవస్థను చిన్నారులకు దూరం చేసిందని ఆయన మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు.... ఎన్డీఏ కుటుంబ ప్రభుత్వంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే రావి అన్నారు. తమ విజ్ఞప్తు మన్నించి.... ప్రజల అవసరాలను గుర్తించి గ్రామంలో పాఠశాలలు తిరిగి ప్రారంభించిన ప్రభుత్వానికి సర్పంచ్ థామస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ్,బాలాజీ టిడిపి నాయకులు చేకూరి జగన్మోహన్రావు, గ్రామ పెద్దలు గోరుపర్తి సుబ్బారావు, గుండే సునీల్, గోరిపర్తి నాగరాజు, గాలంకి జనార్దన్ రావు, పంతగాని రాధా, చప్పిడి పాండురంగారావు, వేమూరి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం, దుప్పట్లు,దుస్తులు పంపిణీ

**- ఉమెన్స్ ట్రైవ్ ఏ.పీ ఫౌండేషన్ చైర్మన్ రషీధా**



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్, ఆగస్టు 29. ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ఉమెన్స్ ట్రైవ్ ఏ.పీ చైర్మన్, ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవరెడ్డి స్నేహితురాలు రషీదా ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్క వారి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్, కాశి నగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో 29-8-2024 తేదీన వృద్ధులకు, దివ్యాంగులకు,బాలబాలికలకు మరియు బాటసారిలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేయించి గొప్ప అన్నదానం, జరిపించారు మరియు నూతన దుప్పట్లు దుస్తులు అందరికీ అందించారు .జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ మరియు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఉమెన్స్ ట్రైవ్ ఏ.పీ ఫౌండేషన్ దినదిన అభివృద్ధి చెందాలని, కడప జిల్లా కడప పట్టణం శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి వారికి ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి రాజకీయ భవిష్యత్తు దినదినాభివృద్ధి చెందాలని శాసనసభ్యుల నుండి ఉన్నత పదవులు పొందాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా తెలిపారు. మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ రెడ్డి, జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ,ప్రత్యేకంగా పాల్గొన్నారు ఉమెన్స్ ట్రైవ్ ఏ.పీ ఫౌండేషన్ చైర్మన్ రషీదా ఆర్థిక సహాయంతో వారి అభిప్రాయం మేరకు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, చైర్మన్ అరుణ రెడ్డి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా జరిపించారు. ముఖ్య గమనిక:- రాజకీయ నాయకుల మరియు పెళ్లి రోజులు, సినిమా హీరోల పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు, స్నేహితుల పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు ఎలాంటి శుభకార్యాలైన వారి అభిమానులు అన్నదానం జరిపించవలసిన వారు కింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను.
9014184279,9703105755,
9030068619,8501005384

## డెంగ్యూ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

హైదరాబాద్ : డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎంఏ అండ్ యూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అధికారులు, జిల్లా కలెక్టర్, జోనల్, డిప్యూటీ కమిషనర్లు, చీఫ్ మెడికల్ ఆఫీసర్లు, సీనియర్ ఎంటమాలజీ, అసిస్టెంట్ ఎంటమాలజిస్టులు, ఏఎంహెచ్ఓలు, తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డెంగ్యూ పాజిటివ్ కేసులన్నింటిని తనిఖీ చేయాలని, ప్రతిరోజూ బస్తీ దవాఖానలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా తదితర వ్యాధులపై ఎప్పటికప్పుడు డీసీలు, వైఎస్ఈలు, ఏఈలతో సమీక్షించాలని జోనల్ కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు.

## చేర్యూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాలు



వెల్దండ,ఆగస్టు,30(జనసముద్రం న్యూస్) చల్లగా చూడు తల్లి అంటూ వెల్దండ మండల పరిధిలో చేర్యూర్ గ్రామం లో అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించారు,గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది భక్తుల సందడితో పోచమ్మ దేవాలయం కిటకిటలాడింది. పోచమ్మ బోనాలు గురువారం గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు,శివసత్తుల పూనకాలు విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు తొట్టెల ఊరేగింపు నిర్వహించారు,గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు..ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రేవతి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ శాంతి గోపాల్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, ఎల్లస్కాన్ పేట మహేష్,పురుగుల లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తివేత.

**- దిగువ కృష్ణకు నీటి విడుదల**
**- శ్రీశైలం నుండి కొనసాగుతున్న వరద**



జనసముద్రంన్యూస్, నాగార్జునసాగర్ ,ఆగస్టు 29. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుండి 3,56,063 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురువారం నాటికి నీటిమట్టం 590 అడుగులుగా ఉన్నది. టీఎంసీలలో 312.0450 కు సమానం. దాంతో నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నిండడంతో శ్రీశైలం నుండి వచ్చిన నీటిని ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కనీస స్థాయి నీటిమట్టం 510 అడుగులు. నాగార్జునసాగర్ నుండి కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు ఎడమ కాలువకు 8280 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28,501 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 3,07,382 క్యూసెక్కులు, ఎస్ ఎల్ బి సి ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కులు పూర్తి నీటి విడుదల 3,56,063 క్యూసెక్కులుగా ఉన్నది.

## కేజీబీవీ లో ఘనంగా గిరుడు వెంకట రామ్మూర్తి పంతులు 161 వ జయంతి వేడుకలు.



జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 పుల్లలచెరువు.మండల కేంద్రమైన కేజీబీవీ పాఠశాల, కళాశాలలో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసినమహనీయులు గిరుడు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పూలమాలేషి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనం ప్రపంచంలో ఏ భాషకు ఉండదని ఆమె తెలిపారు, విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఇలాంటి మహానుభావుల యొక్క మంచి లక్షణాలను అలవాటు చేసుకోవాలని, వారిలా జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆమె తెలిపారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి, అధ్యాపకులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు

## చిట్వేల్ ఎన్సిసి విద్యార్థులచే ఘనంగా 2కే రన్




చిట్వేలే జన సోత్రం ఆగస్టు 29: 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ మూర్తి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా ఎన్సిసి విద్యార్థులచే ఘనంగా 2కే రన్ ను నిర్వహించారు. ఈ 2కే రన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. పురుషోత్తం రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ పుట్టినరోజున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఒలంపిక్స్ హాకీలో మూడు గోల్డ్ మెడల్స్ అందించిన ఘనత ఆయనకు చెందుతాదని తెలిపారు. అనంతరం ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ నేటి యువత శారీరికంగా మంచి ఫిట్నెస్ సాధించి , చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని తెలిపారు. ఈ 2కే రన్ ను చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి కేకే వడ్డేపల్లి మూల రోడ్డు వరకు వెళ్లి, తిరిగి పాఠశాల వరకు కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, దుర్గరాజు, పిఇటి షబ్బీర్, చిన్నబాబు, బాలాజీ నాయక్, ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ ఛైర్మన్ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, ఆగస్టు 29, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. మాచర్ల నూతన మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికైన పోలూరి నరసింహారావు సన్మాన కార్యక్రమం స్థానిక కోదండ రామాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్యులు కోదండ రామాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. తొలుత కోదండ రామాలయం వద్ద నుండి పట్టణంలోని ప్రధాన కూడలి లో ఆర్యవైశ్యులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోదండ రామాలయంలో జరిగిన ఆర్యవైశ్యుల అభినందన సభ కు హాజరై సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయం నాదని అంటున్నారు, కాదు విజయం దగాపడ్డ నియోజకవర్గ ప్రజలది, దోపిడీ కి గురైన ప్రజలది, తిరగబడ్డ ప్రజలది, అణచివేత కు గురి కాబడిన ప్రజలది అని అన్నారు. సృష్టి లో ప్రతి జీవి స్వేచ్ఛ ను కోరుకుంటుందని నేను చాలా సందర్భాలలో చెప్పానని గుర్తు చేశారు. పౌరుషాల పురిటిగడ్డ పల్నాడు గడ్డ కొంత కాలం బానిస సంకెళ్లతో కొట్టివేసింది అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒకడొచ్చాడు స్వేచ్ఛ కోసం అయితేనేమి, మంచికోసం అయితేనేమి, సంక్షేమం కోసం అయితేనేమి ఆలోచించి ఈ అద్వితీయమైన విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఇరవై ఏళ్ల లో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, చివరికి ఆంజనేయ స్వామి భూములను కూడా నాటి వైసీపీ నాయకులు కబ్జా చేశారని, 21ఎ యాక్ట్ తీసుకొచ్చి జగన్మోహన్రెడ్డి రైతుల్ని మోసం చేశాడని , మన టీడీపీ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సియం చంద్రబాబు నాయుడు గురించి ప్రస్తావిస్తూ 73ఏళ్ళ వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లో మొట్టమొదటి ప్రాధాన్య అంశాలు గా తాగునీరు, సాగునీరు, మెరుగైన వైద్యం, మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను ప్రభుత్వ మ్యానిఫెస్టోలో పెట్టటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న ఎస్ఐ అర్జున్

**- ఖాకీ యూనిఫామ్ మాటున ఖాటిన్యమే కాదు కరుణ కూడా దాగి ఉంటుందని నిరూపించిన తోట్లవల్లూరు ఎస్ఐ**



జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. ఆగస్టు.29. గొర్రెపోతుల దాడిలో గాయపడిన బాలుడికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాపాయ పరిస్థితి నుండి తప్పించిన తోట్లవల్లూరు ఎస్సై అర్జున్ ని జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర రావు ఐపీఎస్ అభినందించారు. వివరాల్లోనికి వెళ్తే తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెనమకుర్రు గ్రామానికి చెందిన గంట ధర్మేంద్ర మూడు సంవత్సరాల వయసు కలిగిన తన కుమారుడైన అభినయ్ ను వెంటబెట్టుకొని వీధిలోనికి వెళ్ళాడు. అదే సమయంలో రెండు గొర్రెపోతులు పరస్పరం దెబ్బలాడుకుంటూ అక్కడే ఆటలాడుకుంటున్న ఆ బాలుడు మీదకి దూసుకు వచ్చాయి. ఆ రెండు గొర్రెపోతుల మెడలో ఉన్న తాడు ఆ బాలుడికి చిక్కుకొని సుమారు 100 మీటర్ల పరిధి వరకు రోడ్డుపై ఈడ్చుకొని వెళ్ళిపోగా, ఆ గ్రామంలో ఉన్న స్థానికులు వాటిని నిలువరించి బాలుడిని వాటి దాడి నుండి తప్పించారు. అయితే గొర్రెపోతులు వేగంగా ఈడ్చుకు పోవడంతో బాలుడి శరీరం అంత రక్త గాయాలు, తన తలకు తీవ్రగాయం అయ్యి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న అభినయ్ ను ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తల్లిదండ్రులు తీసుకొని వెళ్లారు. వెంటనే సమాచారం తెలుసుకున్న తోట్లవల్లూరు ఎస్ఐ అర్జున్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి బాలుడు యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చూడగా, ఆ బాలుడికి శరీరం అంత అయిన గాయాలకు తీవ్రంగా రక్తం కోల్పోయాడు. రక్త దాతల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల బాధను గమనించిన ఎస్ ఐ అర్జున్ ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న బాలుడికి రక్తదానం చేసి తన మానవత్వాన్ని కనబరుచుకున్నారు. వారి బాధను గమనించి క్షణమాత్రం ఆలస్యం చేయకుండా తన కుమారుడికి రక్తదానం చేసిన ఎస్ఐ అర్జున్ కి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఐపీఎస్ ఎస్ఐ అర్జున్ ని ప్రత్యేకంగా అభినందించారు..

## ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, ఆగస్టు 29, పల్నాడు జిల్లా, మాచర్ల. నాడు నాగిరెడ్డి నేడు బ్రహ్మారెడ్డి నిరుద్యోగ యువకులకు అభినవ బాలచంద్రుడిగా మాచర్ల నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పనిచేస్తూనే ఉన్నాడు. అందుకు అనుగుణంగా తాను ప్రమాణ స్వీకారం చేసిన 100 రోజుల లోపల మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 803 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఆఫర్ లెటర్లు ఆయా మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా అందించారు. వీరిలో సుమారు 450 మంది విధుల్లో చేరిపోయారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలు తనకు అందించిన అఖండ విజయం తన భుజస్కందాలపై పెద్ద బాధ్యతనే ఉంచారని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం అందించే నోటిఫికేషన్ లపై ఆధారపడకుండా దేశంలోని పలు మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి వారిని మాచర్ల నియోజకవర్గానికి ఆహ్వానించి ఈ ప్రాంత ప్రజల సమస్యలను వివరించి వారికి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం ఆయన ముందు చూపుకు నిదర్శనం అని పలువురు రాజకీయ పండితులు కొనియాడుతున్నారు. జూలకంటి బ్రహ్మారెడ్డి తండ్రి జూలకంటి నాగిరెడ్డి రెండు పర్యాయాలు గురజాల మాచర్ల ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన సమితి ప్రెసిడెంట్ గా పనిచేసిన సమయంలోనే పల్నాడు ప్రాంతంలో అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఇప్పటికీ ఆయన ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన ఆ కుటుంబ సభ్యులు జూలకంటి కుటుంబానికి వీరవిధేయులుగా ఉంటూ వస్తూ ఉన్నారు. సుదీర్ఘకాలంగా మాచర్ల సమితి ప్రెసిడెంట్ గా పనిచేసినా, గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేసిన, నాగిరెడ్డి సతీమణి జూలకంటి దుర్గాంబ ఒక పర్యాయం మాచర్ల ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ ఆస్తులు కోల్పోయారే తప్ప ఆస్తులు కూడా కట్టలేదని నిజాయితీకి జూలకంటి కుటుంబం నిదర్శమని గురజాల మాచర్ల నియోజకవర్గ ప్రజలు వారిని అభిమానిస్తూ వారి వెన్నంటి నడుస్తున్నారు. గడచిన 20 సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గం లో నిరుద్యోగ యువకులు భారీగా పెరిగి ఉన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కనుచూపుమేరా కనిపించకపోవడంతో యువత నిరాశ నిస్పృహలో మునిగిపోయి ఉన్నారు. ఈ సమయంలో జూలకంటి బ్రహ్మారెడ్డి నిరుద్యోగ యువతకు నేను ఉన్నాను అంటూ మెగా జాబ్ మేళా నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి అభినవ బాలచంద్రుడిగా వారి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని పలువురు యువకులు అభినందిస్తున్నారు. మాచర్ల నియోజకవర్గం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి సామాజిక న్యాయం చేస్తానని సాగునీరు త్రాగునీరు మెరుగైన వైద్యం మెరుగైన విద్య ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ధ్యేయం అంటున్న బ్రహ్మారెడ్డి వెంట నడిచేందుకు యువత ఉత్సాహంగా ఆసక్తి చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు , స్టూడెంట్స్ పాల్గొన్నారు.

అన్ని పాఠశాలలు, కళాశాలలు హాస్టళ్లను సందర్శించి డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని . ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఫగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్లమ్ ఏరియాలో పాజిటివ్ కేసులున్న ప్రాంతాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని, సీనియర్ ఎంటమాలజిస్టులు, అసిస్టెంట్ ఎంటమాలజిస్టులు ప్రతిరోజూ 5 నుంచి 6 ప్రాంతాల్లో తప్పకుండా రీచెక్ చేయాలని సూచించారు.

# తెలుగు భాషా దినోత్సవం తెలుగు వెలుగు సత్కారాలు




జనసముద్రం న్యూస్,29ఆగస్టు, అనంతపురం. తెలుగు భాష గొప్పతనం క్రమక్రమంగా తరిగిపోతున్నది. ఇప్పటికే కొన్ని అక్షరాలు వాడుక భాష నుండి వెలు వేయబడ్డాయని, మాతృభాష మృత భాష కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉండాలని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి అన్నారు . తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ గారి అధ్యక్షతన తెలుగు వాడుక భాషా పితామహుడు శ్రీ. గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి 161 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ,స్కూల్ ప్రిన్సిపాల్ తో పాటు ముఖ్య అతిథులు తెలుగు వెలుగు టీవీ రెడ్డి జిరసం సలహాదారులు కంబదూర్ షేక్ నబి రసూల్ మహా బోధి సంస్థ అధ్యక్షులు దాసన్న గారి కృష్ణమూర్తి ఆశ్రయ అనాధాశ్రమం నిర్వాహకులు ఎర్రగుంట కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలలో తెలుగు భాష క్రమక్రమంగా అంతరించిపోతున్నదని , పరభాషలను గౌరవించాలి కానీ మాతృభాషను విస్మరించ కూడదని ,తెలుగు భాష గొప్పతనం ప్రపంచ నలుమూలల ఖ్యాతిని అర్జించిందని అయితే నేడు తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యత తగ్గడం వలన రేపటి తరానికి తెలుగు భాష కనుమరుగవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .తెలుగు భాష మృత భాష కాకుండా తగిన ప్రోత్సాహం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు .తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ,చిత్రలేఖనం, కళా ప్రదర్శనలు,వక్తృత్వ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు ,ప్రశంసా పత్రాలను అందించారు .స్కూల్ యాజమాన్యం అతిథులను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వేడుక నిర్వాహకులు ఎం. గాయత్రి తెలుగు వెలుగు మహిళా కార్యదర్శి వి. రాజేశ్వరి ,స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది,తల్లిదండ్రులు, మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



జనసముద్రం ఆగస్టు 29: డిండి:- శ్రావణ మాసంలో నిర్వహించుకునే పండుగలలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో గురువారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.గ్రామదేవతలకు పూజలు నిర్వహించి,స్థానిక కోట మైసమ్మ వద్ద పూజలు నిర్వహించి,బొడ్రాయి వద్ద ఘనంగా బోనాలతో మహిళా భక్తురాల్లు భక్తిశ్రద్ధలతో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి, నైవేద్యలనుసమర్పించి తమ ముక్కులను చెల్లించుకున్నారు.తర్వాత ఊరేగింపుగా బోనాలు బయలుదేరి స్థానిక ముత్యాలమ్మ (పోచమ్మ) గుడి వద్ద బోనాలు ఊరేగింపుగా వెళ్లి బోనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కేరళ వాయిద్య బృందాలు,డబ్బుల చెప్పుల్లు, పోతరాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న,మాజీ ఎంపీటీసీలు ఏటి రాధికా కృష్ణ, బుష్పాక వెంకటయ్య ,మాజీ ఉప సర్పంచులు పోలం శ్రీనివాసులు, పోలం లక్ష్మణ్,మాజీ ఉపసర్పంచ్ నుకం వెంకటేష్,తుమ్మల లక్ష్మారెడ్డి,పున్న దినేష్ లింగమయ్య ,బాదముని శ్రీనివాస్ గౌడ్ గిరమోని శ్రీనివాసులు హనుమాన్ కేశవులు ,ఎలకుర్తి మల్లేష్, వంగాల రఘుమారెడ్డి, జైపాల్ రెడ్డి ,నల్లగంతుల రవి, బల్మూరి సాయి బాబా, నల్లగంతుల పురుషోత్తం, నల్లగంతుల వెంకటయ్య తదితరులు గ్రామ,పరిసర గ్రామ ప్రజలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు.

# నివాళులర్పిస్తున్న దృశ్యం

## - నరసింహారావు సేవలు మరువలేనివి



ఆగస్టు 29(జన సముద్రం న్యూస్ చింతపల్లి) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు ఉజ్జిని నరసింహారావు సేవలు మరువలేనివని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామంలో గురువారం నరసింహారావు పదవ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ నరసింహారావు చిన్ననాటి నుండే వామపక్ష భావాజాలానికి ఆకర్షితులై, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి ఎన్నో విద్యార్థి ఉద్యమాలు నిర్వహించారన్నారు. తదనంతరం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. మర్రిగూడ మండలాన్ని కేంద్రంగా చేసుకొని నరసింహారావు నిర్వహించిన ప్రజా పోరాటాలు చిరస్మరణీయమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ఎర్రజెండ నీడనే నిలిచిన పోరాటయోధుడు అన్నారు. నరసింహారావు భౌతికంగా మన ముందు లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంత కృషి చేయాలని యాదగిరిరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఘడియగౌరారం మాజీ సర్పంచ్ ఉజ్జిని లక్ష్మీ విద్యాసాగర్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, నరసింహారావు సతీమణి ఉజ్జిని యాదమ్మ, జక్కుల మల్లేష్, జక్కుల సత్తయ్య, వారికుప్పల రామకృష్ణ, పర్వతాలు, నారిమళ్ళ క్రిష్టఫర్, కృష్ణయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# టి. పి. ఎస్. ఎఫ్.జిల్లా కమిటీలో మహాదేవపూర్ కార్యదర్శిలకు అవకాశం





తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ స్ ఫెడరేషన్ జిల్లా కమిటీలో మహాదేవపూర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు అవకాశం దకడంతో మండలంలోని కార్యదర్శులు గురువారం హర్షం వ్యక్తం చేశారు మహాదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి అంగోల్ సమ్మయ్యకు టిపిఎస్ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి సృజన్ కు జిల్లా ఉపాధ్యక్షుడిగా మహిళా విభాగం నుండి ఎల్కేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రీ కి జిల్లా కార్యవర్గ సభ్యులుగా అవకాశం ఎక్కడంతో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

# పేటలో అత్యధిక సభ్యత్వం నమోదు చేయాలి

బిబిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



అత్యధికంగా బిజెపి పార్టీ సభ్యత్వం చేపట్టాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, పిలుపునిచ్చారు.గురువారం నారాయణ పేట పట్టణ బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల సమావేశం పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నాగురావు నామాజీ,పార్లమెంట్ కన్వీనర్ నర్సన్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట మున్సిపాలిటీ లో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రపంచంలోనే బిజెపి సభ్యత్వం గిన్నిస్ రికార్డు సాధించిందని వారు తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నూతన యువత రాజకీయలోకి రావాలని పిలుపునిచ్చారని దానికి మన పార్టీ కొత్త వారికి సభ్యత్వం కల్పించి రాజకీయాల్లోకి చేర్చుకోవాల్సిన అవస్యకత చాలా ఉందని అన్నారు.ప్రతి బూత్ లో 300 మంది సభ్యులకు పైగా చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో పట్టణ కన్వీనర్ అప్పిరెడ్డిపల్లి రాము,జిల్లా సభ్యత్వ కో కన్వీనర్ కేంచె శ్రీనివాసులు,నక్క సత్యనారాయణ,పాండు,సత్యరఘుపాల్ రెడ్డి,పోషల్ వినోద్,గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈనెల 26 సోమవారం నుండి 29 గురువారం వరకు పాటిబండ్ల శ్రీ ప్రసన్న శ్రీరామ్మూర్తి హనుమాన్ కళ్యాణ మండపంలో నాలుగు రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు పూజా కార్యక్రమాలు భగవద్గీత శ్లోకాల పటణతో ప్రారంభమై పల్లకి సేవతో పట్టణంలోని అన్ని కాలనీలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక లక్షట్ పేట శాఖ కమిటీ నాయకులు మాట్లాడుతూ భగవద్గీత పుట్టిన తర్వాత శ్రీకృష్ణుడు సామాన్య మనిషి కాదని కొందరు జ్ఞానులు గ్రహించగలిగారని తెలిపారు. అప్పటినుండి శ్రీకృష్ణ జయంతి చేయుటకు పూనుకున్నారు. అలా ఏర్పడినదే శ్రీకృష్ణ జన్మాష్టమి అన్నారు. శ్రీకృష్ణాష్టమిని భక్తితో చేయుట వలన ఆ ప్రాంతంలో ప్రకృతి భూతములు వైపరీత్యాలు తగ్గిపోవునని అన్నారు. భగవంతునికి భక్తి కలిగి ఉన్న ప్రాంతంలో వర్షములు సక్రమంగా కురుస్తాయని తెలిపారు. హిందువులలో ఆధ్యాత్మికను పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక లక్షట్ పేట శాఖ కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

: సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. మండల కేంద్రం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యాశాల కార్యక్రమం ను బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన అతి పెద్ద పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.రాష్ట్రంలో ప్రజలు మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే అని ఈ రెండు పార్టీల మీద ప్రజలకు నమ్మకం పోయిందని బిజెపి పార్టీపై విశ్వాసం కలిగిందని బూతు స్థాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలో అత్యధిక సభ్యత్వం చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్,సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇన్చార్జి లవన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు అడప బిక్షపతి మండల ఇన్చార్జి జాడి రామరాజు నేత బోడ నవీన్ నాయక్ తోటకూరి మధు, వజ్రా రవి,గంగాపురం బిక్షపతి,మామిడి యాకయ్య, చెవ్వ రామచందర్,బోడ స్వామి నాయక్, బుర్కా సారంగపాణి పిన్నింటి రవీందర్ రెడ్డి నాగరాజు, దండు ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# బాసర వారసంతలో దొంగల చేతివాటం



కేంద్రంలో ప్రతి బుధవారం జరిగే కూరగాయల సంతలో దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మార్కెట్లో కూరగాయలు కొంటున్నట్లు నటిస్తూ దొంగలు రెచ్చిపోతున్నారు. నిన్న జరిగిన మార్కెట్లో బాసరకు చెందిన బ్యాంక్ సిబ్బందితో పాటు మరో వ్యక్తి సెల్ ఫోన్ ఎత్తుకెళ్లరని బాధితులు వాపోయారు. గత వారం సంతలో కూడా ఆరుగురి సెల్ ఫోన్లు ఎత్తుకెళ్ళరని పలువురు పేర్కొన్నారు.ఎప్పటికైనా పోలీసులు సంత పై నిఘా ఏర్పరచి దొంగల బారి నుంచి రక్షించాలని కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సూరిమిల్ల గంగరాజయ్య సుంకరి ఇటివల అనరోగ్యం తో మరణించడంతో గురువారం రఘునాథ్ వేరబెల్లి ఫౌండేషన్ అద్వర్యంలో బిజెపి ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు తాగరపు గంగన్న అద్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో బీజేపీ నాయకులు కొత్తూరి చిన రాజయ్య, అచ్చె రాజయ్య, చంద్రయ్య, రవి, లవణ్ లు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఐ కరపత్రాల పంపిణీ.



మండలంలోని దౌడేపెల్లి గ్రామంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని గురువారం సిపిఐ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ..... ప్రజా సమస్యల పైన పోరాటం చేసి పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ ముందుంటుంది అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గతంలో దౌడేపెల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, లింగం రవి, మండల కార్యదర్శి మేదరి దేవవరం, సహాయ కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి, దుర్గం దేవన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత,సైబర్ క్రైమ్,ట్రాఫికింగ్,మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు.






ఎస్పి సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశానుసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో గురువారం మండలంలోని నామాలపడు ఏకలవ్య మోడల్ స్కూల్ లో షీ టీమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గార్ల, బయ్యారం పరిధి సీఐ రవి కుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి, షీ టీమ్ ఎ ఎస్సై ఆనందం పాల్గొని షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని, వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ,అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబర్లలో సంప్రదించాలని,ఆడవారు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి సేఫ్ ఆప్ ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,
ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ ను గానీ,పోలీసులకు గానీ సంప్రదించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.షీ టీం ను సంప్రదించడానికి క్యు ఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్నగ్రాం ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చునని తెలిపారు. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాలు మరియు సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, డయల్ 100 మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి 100 మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని,అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని,షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియపరిచినచో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో
కళాజాగృతి బృందంబీ సతిష్, తిరుపతి,
జపిహెచ్ఎస్ హెడ్మాస్టర్ అశోక్ కుమార్ , వైఎస్ ప్రిన్సిపాల్ ధనరాజ్
షీ టీం సిబ్బంది డబ్ల్యూపిసి అరుణ,పార్వతి,
బరోసాస్తాఫ్ సాహితీ, ఏ హెచ్ టి యు సుప్రజ,తదితరులు పాల్గొనడం జరిగింది.

